**NSS RGUKT APIIIT R.K-VALLEY (01st MARCH, 2020 – 18th MARCH, 2020)**

**NATIONAL DEWORMING DAY :**

**MEDIA PHOTOGRAPH :**

# నులి పురుగుల నిర్మూలనకు చర్యలు

**వేంపల్లె, మార్చి 17 (ప్రభన్యూస్) :** నులిపురుగు నిర్మూళనకు చర్యలు తీసుకుంటున్నట్లు తాళ్లపల్లె వైద్యాధికారిణి డా.స్వాతిసాయి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లె మండలం ఇడుపులపాయ ఆర్జేయూకెటీ ఆర్కెవ్యాలి ట్రిపుల్ఐటీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నేషనల్ డివార్మింగ్ డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయిల్ ట్రాన్స్ మిటెడ్ హెల్మిన్ థియోసిస్ ఎస్టిహెచ్ ఇది పేగుల్లో ఇన్ఫెక్షన్కు గురి చేసి నులిపురుగుల సమస్య. ఇది పిల్లల ఎదుగుదల పైన, వారి ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుందన్నారు. దీనివల్ల పిల్లల్లో రక్తహీనత,




సమావేశంలో మాట్లాడుతున్న డా.స్వాతిసాయి

పౌష్టికాహార లోపం వంటివి ఏర్పడవచ్చన్నారు. ఇందుకు క్రమం తప్పకుండా నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మందులు వాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినట్లు ఆమె అన్నారు. దీనివల్ల పిల్లల్లో కౌమార దశలోనే వారిలో ఎస్టిహెచ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులు మెరుగుపడడానికి ఇది ఉపకరిస్తుందన్నారు.

తద్వారా మెరుగైన ఆరోగ్యం, పిల్లలకు పోషకా లు అందడానికి వీలు కలుగుతుం దన్నారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంకో ఆర్డినేటర్ భాస్కరయ్య, అధికారులు రమేశ్, సుధాకర్ రెడ్డి, దీప్తి, ఆసుపత్రి ఇన్ఛార్జ్ రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.